విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 19, అక్టోబరు - 2024 8 పేజీలు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించండి

ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే. చిన్నయ్య

విశాలాంధ్ర -కడప : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. 11వ పిఆర్‌సికి సంబంధించిన బకాయిలు, 12వ పిఆర్‌సి ఏర్పాటు చేసి తక్షణమే ఐ ఆర్-30% అమలు చేయాలి. సరెండర్ లీవ్ ఎన్కాస్మెంట్ రెండు సంవత్సరాలు బకాయిలు వెంటనే చెల్లించాలి. జిపిఎఫ్‌లోన్లు ఏపీజిఎల్ఐ బకాయిలు వెంటనే చెల్లించాలి. 6 నెలలకోసారి చెల్లించాల్సిన డిఏలు రెండు విడతలుగా దీపావళి సందర్భంగా అయినా చెల్లిచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3% డిఏ చెల్లించడాన్ని బట్టి కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్ నరసింహులు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు -జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్యజిల్లాలో మొత్తం 470 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటివరకు 138 గ్రామాలలో రీ సర్వే పూర్తి కాబడిందని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. రీసర్వే పూర్తి అయిన గ్రామాలలో భూ సమస్యలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించడమైనదని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించుటకు సిద్ధంగా ఉందని జిల్లా సంయుక్త కలెక్టర్ పేర్కొన్నారు. ఈ గ్రామ సభలు ఈనెల 18వ తేదీ నుండి ప్రారంభమై 30 రోజుల ప్రభుత్వ దినాలలో జరుపబడును. ప్రతి సర్వే పూర్తికాబడిన గ్రామంలో గ్రామ సభ జరుగు తేదీలను చాటింపు ద్వారా ముందస్తుగా తెలియపరచి మండల తాసిల్దారు ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దారు, మండల సర్వేయరు, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్‌తో కూడిన అధికారుల బృందంతో గ్రామసభ నిర్వహించబడునని తెలియజేశారు. గ్రామసభల యందు స్వీకరించబడిన అర్జీలను అధికారులు నిర్ణీత గడువు లోపల పరిష్కరిస్తారు. కావున రిసర్వే పూర్తయిన 138 గ్రామాల రైతులు తమ గ్రామంలోని గ్రామసభలో పాల్గొని ఈ సర్వేలో తమకు వచ్చిన సమస్యలను అధి.కారులకు అర్జీ ద్వారా విన్నవించుకొని సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు.

పోలీసుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలోని పోలీసులు హోంగార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు 'గ్రీవియన్స్ డే' నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు/హోంగార్డ్స్ సిబ్బంది, వ్యక్తిగత, స్పౌస్, చిల్డ్రన్స్, మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బందికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

పోలీసు అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం..

విధినిర్వహణలో మృతి చెందిన పోలీసు సిబ్బంది సంక్షేమ కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగం "నాయుడు అన్నారు. విధినిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబ సభ్యులతో, జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు కాన్ఫెరెన్సు హాలులో జిల్లా ఎస్పీ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం పరంగా అందాల్సిన సౌకర్యాలు (బెనిఫిట్స్), కుటుంబ స్థితి గతులు, బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ బి.చిన్నికృష్ణ ఏవో బి.కృష్ణుడు, ఆర్ఐలు (అడ్మిన్) వి.జే.రామకృష్ణ, ఏంటిఓ యం.పెద్దయ్య, డిపిఓ ఏటూ క్లర్క్, సునీల్, విధి నిర్వహణలో మరణించిన, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వ్యాధుల రహిత కుటుంబమే రాష్ట్ర సౌభాగ్యం

జిల్లా డి.యం అండ్ హెచ్.ఓ.డా.కొండయ్య

విశాలాంధ్ర- పీలేరు : గృహంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యకర అలవాట్లు స్వంతం చేసుకుంటే వ్యాధుల రహిత సమాజం సాధ్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కొండయ్య ప్రజలకు సూచన సలహా లిచ్చారు.శుక్రవారం పీ.హెచ్.సీ తలుపుల ప్రధాన వైద్యాధికారి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు అర్‌టిసి నల్లగుట్టలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని, సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్ ఆధ్వర్యంలో చేపట్టిన దోమలు, లార్వా నివారిని మందుల పిచ్చికారి కార్యక్రమాలను డాక్టర్ కొండయ్య తనిఖీ చేశారు. మరి కొన్ని మెరుగైన సూచనలిచ్చారు.ప్రతికూల వాతావరణ మార్పుల దృశ్య,ముందస్తు నివారణ చర్యల్లో దోమల నియంత్రణ,సురక్షిత నీరు,తాజా ఆహారం,తరచూ చేతుల శుభ్రత,పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.అంటు వ్యాధుల్ని నిర్లక్ష్యం చేయక తక్షణం ఉచిత వైద్య సలహా, సూచన, చికిత్సలు పొందాలని వివరించారు. ఆరోగ్య సమస్యలపై తక్షణమే స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. వైద్య శిబిరంలో 32 మందికి చిరు వ్యాధులకు చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలోడాక్టర్ రమేష్ రెడ్డి,విద్యాసాగర్, హెచ్.ఇ కొండయ్య,శ్రీనివాసులు,కుసుమ,ఏయన్ యం. విజయ కుమారి, ధనమ్మ, సి.హెచ్.ఓ అయేషా పాల్గొన్నారు.

లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలి

లింగ నిర్ధారణకు పాల్పడితే క్రిమినల్ కేసులు

బాల్య వివాహాలు జరిపిన వారి పై కఠిన చర్యలు.

పిసిపీఎన్డిటీపై..డీఎల్ఎంఎంఏఏ కమిటీ సమావేశంలో

రెవెన్యూ డివిజనల్ అధికారి పి. జాన్ ఇర్వీన్

విశాలాంధ్ర-కడప : సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒకరూ కృషి చేయాలని, లింగ వివక్షతను చూపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి పి. జాన్ ఇర్వీన్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలోని థామస్ మన్రో మీటింగ్ హాలులో రెవెన్యూ డివిజనల్ అధికారి పి. జాన్ ఇర్వీన్ అధ్యక్షత న పిసి పీఎన్డిటీ (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన) పై..సమావేశం జరిగింది. పిసి పీఎన్డిటీ జిల్లా నోడల్ అధికారి డా. ఉమ మహేశ్వర కుమార్.. సంబంధిత అధికారులతో.. సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రప్రియేట్ అథారిటీ (డీఎల్ ఎంఎంఏఏ) కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి పి. జాన్ ఇర్వీన్ మాట్లాడుతూ...బాలల లింగ నిష్పతిని గమనిస్తే.. బాలురతో పోలిస్తే బాలికల శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ఈ అసమానతను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలకు కారకులైన వారికి చట్టపరమైన శిక్షను కూడా విధించడం జరుగుతోందన్నారు. స్కానింగ్ సెంటర్ల లోను, ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, బ్రూన హత్యలు చేయడం.. ఆడ పిల్ల వద్దంటూ.. కుటుంబంలో ఎవరైనా వేధింపులకు గురిచేస్తున్నట్లు సంపూర్ణ ఆధారాలతో తమకు తెలియ జేయవచ్చన్నారు. "లింగ వివక్ష" జరగుతోందని, బాధితురాలు కానీ, కుటుంబ సభ్యులు కానీ, ఇతరులు కానీ.. తగు ఆధారాలతో తమ దృష్టికి తీసుకు వస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లింగ వివక్షతపై వ్యతిరేకిస్తూ, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేసే వారికి పిసి పీఎన్డిటీ కమిటీ అండగా వుంటుందన్నారు. లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లు, వైద్యులపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి.. కఠినమైన శిక్షను అమలు చేయాలన్నారు. ఎక్కడైనా, ఎవరైనా.. లింగ నిర్ధారణకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు

ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టండి : కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో వర్షం వల్ల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కడప నగరంలోని ప్రధాన ప్రాంతాలను సందర్శించారు. ఆయన మార్నింగ్ విజిట్‌లో భాగంగా ఆర్టీసీ బస్టాండ్, గురుకుల విద్యాపీట్, బ్రహ్మయ్య షడ్, అప్సర సర్కిల్, టీటీడీ కళ్యాణమండపం, ప్రకాశ్ నగర్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్శనలో, వర్షం కారణంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిల్వ ఉన్న నీటిని తొలగించేందుకు, అక్కడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాల్సిం దిగా అధికారులను ఆదేశించారు. ఆయన నీటి నిల్వ సమస్యల పరిష్కారానికి తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. గురుకుల విద్యాపీట్ నుండి బ్రహ్మయ్య షడ్ వరకు వర్షపు నీరు నిల్వ ఉండడంతో ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకు ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం కలిసి సమిష్టిగా పని చేయాలని కమిషనర్ అన్నారు. ఈ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్క రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అప్సర సర్కిల్ నుండి టీటీడీ కళ్యాణ మండపం వరకు ఉన్న చెత్త పాయింట్లను వెంటనే తొలగించి పరిసరాలను శుభ్రపరచాలని శానిటేషన్ అధికారులను ఆదేశించారు. పర్యావరణ శుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని సూచించారు. , ప్రకాశ్ నగర్ వద్ద విశ్వేశ్వరయ్య సర్కిల్ సమీపంలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను పరిశీలించారు. ఈ పనులు నాణ్యతతో, పూర్తవ్వాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇతర నగర పాలక సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి

రాష్ట్ర అధ్యక్షుడిని కోరిన గన్నే సుబ్బ నరసయ్య నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: గత వైసిపి పాలనలో రాజంపేట నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని రాజంపేట మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు అన్నారు. శుక్రవారం విజయవాడలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులను, మాజీ శాసన మండలి చైర్మన్ అహ్మద్ షరీఫ్, టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకులు వర్ల రామయ్య లను కలిసి రాజంపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన రాజంపేట నియోజకవర్గంలో నెలకొన్న ప్రధానమైన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అంతే కాకుండా రాజంపేట మండల కేంద్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు ప్రత్యేకంగా వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నియోజకవర్గ ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి అన్నారు. మండల అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు తమ దృష్టికి తీసుకొచ్చిన అన్ని అన్ని విషయాలపై సానుకూలంగా స్పందించి రాజంపేటలో అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. వీరి వెంట టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీం, మంచాల గంగాధర్ తదితరులు ఉన్నారు.

సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయడం జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలో అధికారులు, ఎన్జీవోలు, ప్రజలు అందరినీ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యాలు, గర్భస్రావాలు జరగకుండా ఆపాలని, అందుకోసం ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా.. అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం బాల్యవివాహాల నిర్మూలన పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములై బాల్యవివాహాలను ఆపాలని అన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్న ట్లు తెలిసిన వెంటనే సమాచారం అందించాలని అన్నారు. బాల్య వివాహాలు జరిపిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్లలోను, ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, భ్రూన హత్యలకు సహకరించిన వారికి కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో పిసి పీఎన్డిటి సభ్యులు అయిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణ వాతావరణంలో మద్యం దుకాణం ప్రారంభం

మద్యం దుకాణం వద్దని మహిళల నిరసన ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు

విశాలాంధ్ర - ముద్దనూరు : మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని కోరుతూ జోరువానలోనే ప్రజలు శుక్రవారం నిరసన తెలిపారు. ఘర్షణ వాతావరణంలో మద్యం దుకాణం ప్రారంభం చేయడంతో ఇరువర్గాలను పోలీసులు చెదరగొట్టారు. స్థానిక నాలుగో రోడ్ల కూడలిలో నిత్యం రద్దీగా ఉండే ప్రదేశంలో ఓ బ్రాందీ షాపు ఉండటం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నట్లు తెలిపారు. పాదచారులు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.

అభివృద్ధిలో ఉపసర్పంచులు వార్డు మెంబర్లు భాగస్వామ్యం కావాలి :ఎంపీడీవో వరప్రసాద్

విశాలాంధ్ర-రాజంపేట: గ్రామపంచాయతీల అభివృద్ధిలో ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు భాగస్వా మ్యాలు కావాలని రాజంపేట ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం రాజంపేట ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో మండలంలోని ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించ్చారు. ఈ సందర్భంగా పంచాయతీలో ప్రస్తుతం పల్లె పండుగ కార్యక్రమంలో చేపడుతున్న టువంటి అభివృద్ధి పనులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఉపసర్పంచులు వార్డు సభ్యులు పంచాయతీలో జరిగే సమావేశాలకు తప్పకుండా హాజరు కావాలని చెప్పారు. పంచాయతీలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిలో భాగస్వామ్యం అయినప్పుడే పంచాయతీ అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ

విశాలాంధ్ర-సుండుపల్లె : మండలంలోని గ్రామ సర్పంచ్ లు,వార్డు సభ్యులకు గ్రామపంచాయతీలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో మండల అభివృద్ధి అధికారి యస్ సుధాకర్ రెడ్డి శుక్రవారం మండల ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో మీకున్న అధికారాలు ఏమిటో ముఖ్యంగా తెలుసుకోవాలన్నారు. శిక్షణ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు. తద్వారా గ్రామాల్లో ఏ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సురేష్ బాబు పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ లు ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్ పరామర్శించిన అంజాద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ కార్పొరేటర్ అల్తాఫ్ ని శుక్రవారం మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఎస్.బి.అంజాద్ భాషా పరామర్శించారు. ప్రమాదవశాత్తు కాలు విరిగి చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ షఫీ, నాయకులు దాసరి శివ, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, సుఖ, బన్నా తదితరులు ఉన్నారు.

మునగాకులో అనేక పోషకాలు - 300 రకాల వ్యాధులకు దూరం : సిడిపిఓ శ్రీదేవి ఉద్ఘాటన

విశాలాంధ్ర - ఖాజీపేట : మునగాకులో అనేక పోషకాలు ఉన్నాయని మునగాకు 300 రకాల వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుందని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి పేర్కొన్నారు. మండల పరిధిలోని చేముల్లపల్లె గ్రామంలో గర్భవతులకు బాలింతలకు మునగాకు ఉపయోగాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ బాలింతలకు మునగాకును కూరగా వండి పెడితే పాలు పెరుగుతాయి మునగాకుల రసాన్ని పాలతో కలిపి పిల్లలకు అందిస్తే వారి ఎముకలు బలంగా తయారవుతాయన్నారు. మునగాకులో ఎ.సి విటమిన్లు పుష్కలంగా ఉండడంతో గర్భిణీలు, బాలింతలకు ఇస్తే వారికి అవసరం అయిన కాల్షియం, ఐరన్, విటమిన్లు పుష్కలంగా లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ జుభైబి,ముంతాజ్ బేగం పార్వతి నాగమణి ఎస్తేరు రాణి,అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో టపాసుల అక్రమ నిల్వలు!

ఈమారైనా నిబందనలు అమలయ్యేనా ?

ధరల నియంత్రణ సాద్యమేనా?

అధికారుల అండదండలపై అనుమానాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : దీపావళి పండుగను పురస్కరించుకొని ఈ ప్రాంతంలో ఏర్పాటు కానున్న టపాసుల విక్రయ దుకాణాల్లో నిబంధనల అమలు సాధ్యమేనా అన్న ప్రశ్న సర్వత్రా వ్యక్తమవుతోంది. గతేడాది ఎర్రగుంట్ల పట్టణ, మండలంలో 19దుకాణాలు ఏర్పాటయ్యాయి. ఇందులో ఎర్రగుంట్ల పుంపాలికలో 12 దుకాణాలు నిర్వహించారు. అయితే వీటి నిర్వాహకులు నిబందనలకు తూట్లు పొడుస్తూ విక్రయాలు కొనసాగించారన్న ఆరోపణలు వ్యక్తమైనప్పటికీ సంబందిత శాఖల అధికారులు ఏ కారణం చేతనో ఏమాత్రం పట్టించుకోలేదన్న విమర్శలు వినిపించాయి. వ్యాపారులు గతేడాది విక్రయించి మిగతా సరుకును (బాణాసంచా) చాలా మంది దుకాణదారులు అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం. అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు, విజిలెన్స్ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా విక్రయదారుల ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోయిందన్న వాదన అప్పట్లో వినిపించింది. టపాసులను నిర్ణీత ధరలకు విక్రయించాల్సిన నిర్వాహకులు అధికారుల అండదండలతో రెట్టింపు ధరలతో అమ్మకాలు జరిపారన్న ఆరోపణలు కూడా లేకపోలేదు.

ఇలా పాటించాల్సి ఉన్నా!

దుకాణం నిర్వహించాలన్నా మందుగుండు సామాగ్రి నిల్వ ఉంచాలన్నా రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, పట్టణంలో మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీల అనుమతులు తప్పనిసరి. ఊరికి దూరంగా ప్రజలకు ఇబ్బందిలేని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలి. ఎన్ని కిలోలకు నిబందనల ప్రకారం అనుమతులు తీసుకున్నారో అంతే బాణాసంచాను దుకాణం వద్ద ఉంచాలి. దుకాణాల వద్ద పేలుడుపదార్థాలు ఉంచకూడదు. నీటి నిల్వట్యాంకుల ఏర్పాటు తప్పనిసరి. విక్రయాలకు, నిల్వ ఉంచడానికి కనీసం 15 మీటర్ల దూరం పాటించాలి. విక్రయదారులు నిబందనలకు తూట్లు పొడుస్తూ అరకొర సామాగ్రితోనే దుకాణాలను నిర్వహించడం మనం చూశాం. పలు దుకాణాల వద్ద నీళ్ల డబ్బాలు, ఇసుక బకెట్లు కూడా కనిపించలేదు. ఏళ్ల తరబడి ఇదే తంతు జరుగుతున్నప్పటికీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈమారైనా నిబంధనలు అమలు చేయడంతో పాటు ధరలను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు. ఈ అంశాలపై కొందరు పౌరులు ప్రజా సమస్యల పరిష్కారవేదిక ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.

సీసీ రోడ్లు ప్రారంభించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని గువ్వలచెరువు గ్రామంలో సిసి రోడ్లు శుక్రవారం ఎంపీడీవో జాషువా ఆ గ్రామ తెలుగుదేశం మైనార్టీ యువ నాయకుడు ఆజాం కలిసిభూమి పూజ చేశారు ఈ ఈ సందర్భంగాఎంపీడీవోజాషువా సిసి రోడ్లకు భూమి పూజ చేసినారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూగ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు టీడీపీ మైనార్టీ నాయకుడు అజం మాట్లాడుతూ రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి. రాంప్రసాద్ ఆదేశాల మేరకు పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించామని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో సర్పంచ్ శివయ్య.ఈవో పి ఆర్ డి పట్నాయక్ టిడిపి నాయకులు హరిప్రసాద్ రియాజ్ కృష్ణయ్య వైద్య సిబ్బంది పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పేదల సాధికారతకు అబివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాం -టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అద్వర్యంలో పేదల సాధికారతకు అబివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాం అని తెలుగు దేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కోడూరు మండలంలోని బొజ్జావారిపల్లిలో, చిట్వేల్ మండలంలోని సిఎం రాచపల్లిలో, ఓబులవారిపల్లి మండ లంలోని బొమ్మవరం,బాలిరెడ్డిపల్లిలో, పుల్లంపేట మండలంలోని రెడ్డిపల్లి,కొట్టాలపల్లి పంచాయితీలలో కోటి పది లక్షల రూపాయిలు వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ ప్రజానుకూల విధానాల దిశగా సుపరిపాలనతో ముందుకు వెలుతున్నామన్నారు.ప్రజల పురోగతి పేదలు అట్టడుగు వర్గాలకు మరింత సాధికారత కల్పించడానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహెంధర్ రెడ్డి, పిఎస్ వేణు, సంగరాజు రవికుమార్ రాజు, పొన్నాటి వాసుదేవరెడ్డి, గజ్జల రమణారెడ్డి, ఎంపిడిఓ లు సిహెచ్ నాగార్జున,మల్ రెడ్డి,పిఆర్ ఎఇ అంజనేయ ప్రసాద్ అకేపాటి సుకుమార్ రెడ్డి, కొమ్మా శివ,తెనేపల్లి చిన్న,కూని చంద్రయ్య, ముప్పాల రాజశేఖర్ రాజు,మావిళ్ల సుబ్బయ్య,గాదెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణ రెడ్డి త్యాగాన్ని అధిష్టానం గుర్తిస్తుందా!

1992 నుండి టిడిపి బలోపేతానికి కృషి

ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న నేతగా గుర్తింపు

రాష్ట్ర స్థాయి నామినేట్ పోస్ట్ వరించేనా!

విశాలాంధ్ర-అట్లూరు/ బద్వేల్ : కడప జిల్లా లో బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కుటుంబానికి కంచుకోటగా భావిస్తుంటారు. దశాబ్దాల కాలం నుండి బద్వేల్ నియోజకవర్గం లో వైఎస్ కుటుంబానికి విడదీయరాని బంధం ఏర్పడింది. బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు యువ నాయకుడు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు నడుచుకుంటూ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేస్తూ 1992 నుండి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి హయాం నుండి వారి అడుగుజాడల్లో నడుచుకుంటూ పార్టీ కోసం పని చేసేవారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భారీ విజయంతో అధికారంలోకి రావడంతో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మరింత జోష్ తో ముందుకు వెళుతుంది. తమ నేత బద్వేల్ నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు మంచూరు. సూర్యనారాయణ రెడ్డి కి నామినేట్ పోస్ట్ తప్పకుండా వస్తుందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆశలు పెట్టుకున్నారు. ఒకానొక సందర్భంలో తిరుమల తిరుపతి దేవస్థానంబోర్డు మెంబర్ పదవి వస్తుందని సోషల్ మీడియా వేదికగా పలు కథనాలు సైతం వచ్చాయి. కానీ ఇటీవల టీడీపీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కొన్ని నామినేట్ పోస్టులు భర్తీ చేశారు. కానీ కొన్ని జాబితాలు విడుదలయ్యాయి. ఆ జాబితాలో సూర్యనారాయణ రెడ్డి పేరు లేకపోవడంతో ఆయన అనుచర వర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. 1992 నుండి 2024 వరకు తెలుగుదేశం పార్టీ జెండాను మోసిన నాయకుడు మంచూరు. సూర్యనారాయణ రెడ్డి అని అలాంటి నాయకునికి పార్టీ గుర్తించి సూర్యనారాయణ రెడ్డి కి చంద్రబాబు నాయుడు నామినేట్ పోస్ట్ ఇవ్వాలని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు కోరుతున్నారు. ఈ విజ్ఞప్తులను తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పరిగణలోకి తీసుకొని సూర్యనారాయణ రెడ్డికి అధిష్టానం నామినేట్ పోస్ట్ ఇస్తుందా లేక స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కానీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కానీ ఇస్తుందా లేక హ్యాండ్ ఇస్తుందా అని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతుంది.

ఖాదరయ్య మృతికి వైవియూ సంతాపం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం కళాశాల హాస్టల్స్ ఉద్యోగి (ఎన్.ఎమ్మార్) ఖాదరయ్య గుండెపోటుతో మృతిచెందారు. వైవీయూ పరిపాలన భవనం ప్రాంగణంలో శుక్రవారం సంతాప సభ నిర్వహించారు. ఖాదరయ్య చిత్ర పటానికి వైవీయూ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఎస్. రఘునాథ రెడ్డి, ఇన్చార్జీ రిజిస్ట్రార్ పి. పద్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.బోధన, బోధనేతర సిబ్బంది సంతాపం వ్యక్తంచేశారు. కళాశాల హాస్టల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాం : మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

విశాలాంధ్ర - బద్వేలు : పల్లె పండుగ వారోత్సవాలు భాగంగా శుక్రవారం గోపవరం మండలంలో కొత్త రేఖలు కుంట ఎస్సీకాలనీ. ఎస్ రామాపురం గ్రామాలలో సిమెంట్ రోడ్లకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన గ్రామసభలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న టైంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా పాళ్ళు అభివృద్ధి కార్యక్ర మాలకు శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహ కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోజడ్పిటిసి జయరామిరెడ్డి జిల్లా పార్లమెంట్ రైతు కమిటీ కార్యదర్శి పళ్లెం ఎల్లారెడ్డి గోపవరం మండల అధ్యక్షురాలు లక్ష్మీదేవి పల్లె ఎల్లారెడ్డి సుధాకర్ రెడ్డి వైఎస్ ఎంపిపి రామ్మోహన్ రెడ్డిభూమిరెడ్డి పల్లె రమణారెడ్డి కాలువ పల్లె సర్పంచ్ పసుపులేటి శ్రీనివాసులు కార్యదర్శులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి :సర్పంచ్ లక్ష్మీదేవమ్మ

విశాలాంధ్ర-గాలివీడు:మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని గాలివీడు సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మిదేవమ్మ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక స్త్రీశక్తి భవన్ లో అంతర్జాతీయ మహిళా రైతు దినోత్సవం సందర్భంగా రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో 100 మహిళా రైతులతో సమావేశం నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మీదేవమ్మ మహిళా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా రైతులు వ్యవసాయంలో మెళుకువలు పాటిస్తూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలను సాగుచేసి పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు.అనంతరం రెడ్స్ సంస్థ అధ్యక్షులు భానూజా మాట్లాడుతూ ఎఫ్పీఓలలో ప్రతీ మహిళా చేరి వారి ఆర్థిక, సామాజిక పరమైన మార్పులు చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఏపీఎం పెద్దరెడ్డయ్య,రెడ్స్ సంస్థ కోఆర్డినేటర్ రవీంద్ర,స్వాతి,భారతి, వెంకటయ్య,యల్లప్ప,ప్రకృతి వ్యవసాయం ఎం.టి రమణ,వెలుగు సిబ్బంది శ్రీనివాసులు పాల్గొన్నారు.

కార్బన్ పౌడర్ నిర్వాహకులపై మైసూరా సోదరుల ఆగ్రహం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సిమెంటు పరిశ్రమలకు సరఫరా అయ్యే కార్బన్ పౌడర్ నిల్వ కేంద్రాలపై మాజీ మంత్రి డాక్టర్ ఎం.వి.మైసూరారెడ్డి సోదరులు ఎం.వి.రమణారెడ్డి, ఎం.వి.శ్రీనివాసులు రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎర్రగుంట్ల కదిరివారిపల్లె రైల్వేగేటు క్రాస్ రోడ్డు వద్ద కార్బన్ పౌడర్ నిల్వ కేంద్రాల్లో వర్షం కారణంగా బ్లాక్ పౌడర్ బురదమయంగా మారి గనులకు వెళ్లే రహదారి అసౌకర్యం మారింది.ఈ నేపథ్యంలో రమణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి ఈ దుస్థితిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. జనావాసాలకు దూరంగా ఉండాల్సిన, సిమెంటు పరిశ్రమల్లో కొనసాగాల్సిన నిల్వ కేంద్రం ప్రైవేటు ప్రాంతాలలో కొనసాగించడం ద్వారా ప్రజల ఆరోగ్యాలపై ఈ పౌడర్ విషప్రభావం చూపుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా నిల్వ కేంద్రం నిర్వాహకుడిపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణం స్థావరాన్ని ఖాళీ చేయాలని లేని పక్షంలో ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

స్థానిక ప్రజాప్రతినిధులకు శిక్షణ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో శుక్రవారం గ్రామ పంచాయతీల ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. నేడు కూడా ఈ కార్యక్రమం కొనసాగనుంది. తొలుత జ్యోతిప్రజ్వలన గావించారు. కోర్సు డైరెక్టర్, ఎంపీడీవో సి.వెంకటరమణయ్య, సహాయ కోర్సు డైరెక్టర్, ఈఓపీఆర్‌డి రంతుల్లయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల విధి విధానాలపై సభ్యులకు వివరించారు. సదరు విషయాలపై ప్రభుత్వం పంపిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సభ్యులకు శిక్షణ ఇచ్చారు.

గార్మి సందర్భంగా జండాలు ఊరేగింపు

విశాలాంధ్ర - ఖాజీపేట :ఖాజీపేటలో గార్మి సందర్భంగా జెండాల ఊరేగింపు కార్యక్రమం చేశారు. స్థానిక ముస్లిం యువకులు, మొహమ్మద్, రఫీ, (పంపం) ముజిబ్, రషీద్, గని ఆధ్వర్యంలో స్థానిక దర్గా వద్ద 11 రోజులుగా పుస్తకం చదవి ప్రత్యేక ప్రార్థనలు చేయడంతోపాటు 12వ రోజు భక్తిశ్రద్ధలతో గార్మి జెండాలు ప్రధాన వీధులలో మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం స్థానిక షాదిఖానాలో అన్నదాన కార్యక్రమంఏర్పాటు చేశారు.

రాములోరి గుడి ప్రారంభోత్సవంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం చెర్లో పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామ స్వామి గుడి విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవాలకు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే శుక్రవారం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజారులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. హారతి అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల వైసీపీ నాయకులు ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

ఎంపీహెచ్ఎస్ పదోన్నతులు ప్రశాంతం

విశాలాంధ్ర-కడప : వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన ఎంపీ హెచ్ఎస్ (ఎఫ్) పదోన్నతులు ప్రశాంతంగా ముగిశాయి. ఎంపిహెచ్ఏగా పనిచేస్తున్న మొత్తం ఏడుగురికి ఎంపీ హెచ్ఎస్‌లుగా పదోన్నతులు కల్పించారు. ఈ సందర్భంగా ఆ శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రామ్ గిడ్డయ్య మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పదోన్నతులు కల్పించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ శాఖ ఆఫీస్ సూపరింటెండెంట్ వెంకటసుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్ వనిష తదితరులు పాల్గొన్నారు.

ప్రతి లాడ్జిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల సర్కిల్ కార్యాలయంలో సీఐ డి.శ్రీనివాసులు, ఎస్ఐ ఆర్.వి.కొండారెడ్డిలు శుక్రవారం లాడ్జిల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐలు మాట్లాడుతూ లాడ్జిలలో దిగే వారి యొక్క పూర్తి వివరాలు సేకరించాలి అన్నారు. అలాగే ప్రతి లాడ్జి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లాడ్జిలో జూదం, వ్యభిచారం, మద్యపానం లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదని వారికి ఎవరైనా అలాంటి కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ, ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది, లాడ్జిల యజమానులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అక్రమాలకు చెక్.!

- పారదర్శకతకు పెద్దపీట వేస్తూ యాప్..

విశాలాంధ్ర-రాయచోటి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పారదర్శకతను పెంచేందుకు అందరికీ సమాచారం అందుబాటులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం జన్ మన్ రేగా పేరిట ప్రత్యేక యాప్ అందుబాటులోకి తెచ్చింది. చేతిలో చరవాణి ఉంటే చాలు సమస్త వివరాలు తెలుసుకోవచ్చు అక్రమాలపై నేరుగా ఫిర్యాదులు చేయవచ్చు.

అరచేతిలోనే అన్ని వివరాలు...

గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలి, ఇందులో కూలీలు వివరాలు హాజరు వేతనాలు తదితర వివరాల సూచికపై క్లిక్ చేస్తే తెలుసుకుంటుంది. రాష్ట్రం జిల్లా మండలం గ్రామపంచాయతీ ఉపాధి జాబ్ కార్డుల సంఖ్య నమోదు చేస్తే వివరాలు ప్రత్యక్షమవుతాయి కూలీ పేరుపై క్లిక్ చేయగానే ఎన్ని రోజులు పని చేశారు. ఎంత కూలి వచ్చింది, ఏ బ్యాంకు ఖాతాలో జమ అయిందన్న వివరాలు కనిపిస్తాయి. ఒకవేళ నగదు జమ కాకపోతే ఎందుకు కాలేదు అన్న కారణాలు స్పష్టంగా కనిపిస్తాయి. పథకంలో చేపట్టే పనులు వివరాల సమాచారము అందుబాటులో ఉంటుంది.

అక్రమాలపై ఫిర్యాదు చేయొచ్చు....

ఉపాధి పనుల్లో అవకతవకలు అక్రమాలు చోటు చేసుకున్నాయని తెలిస్తే యాప్ ద్వారా నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతో పనిచేసిన బిల్లులు చేయకుండా సిబ్బంది ఇబ్బంది పెట్టిన తెలియజేయవచ్చు ఈ

వివరాలన్నీ భాషల్లోనూ అందుబాటులో ఉన్నాయి. పలు ప్రాంతాలలో చేపడుతున్న పనుల్లో అవినీతి బాగోతాలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో యాప్ ద్వారా సౌకర్యం కల్పించారు. ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత పెంచేందుకు కేంద్రం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్న వాటిపై ప్రజలకు అవగాహన ఉండడం లేదు. ఈ నేపథ్యంలో జన్ మన్ రేగా 50 గ్రామస్థాయిలో అధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. దీనిని ఎలా వినియోగించాలన్నది పని చేసే ప్రాంతాల్లో కూలీలకు అవగాహన కల్పిస్తే ప్రయోజనం ఉంటుంది, ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ

ఫ్రైడే డ్రైడే ద్వారానే దోమలను అదుపు చేయవచ్చు

సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మండలంలోని ఎంపీడీవో కార్యాలయం పరిధిలోని, రైతు భరోసా కేంద్రములో శుక్రవారం లైన్ డిపార్ట్మెంట్ సిబ్బందికి, ఈఓపీఆర్డి, మండల లెవెల్ అధికారుల సమక్షంలో సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి పాల్గొని దోమల వలన కలుగు జ్వరాలు, వాటి నివారణ,దోమల అభివృద్ధి అయ్యే ప్రాంతాలు, వాటి నివారణ పద్ధతులను తెలిపారు. తదుపరి సచివాలయం రంగసముద్రం 1, 2, పరిధిలోని సచివాలయం పరిధిలోని గృహాలను సందర్శించి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల చేత ఫీవర్, లార్వా, సర్వే చేయించి, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. దోమల ద్వారా వచ్చు జ్వరాలు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు జ్వరము, పచ్చ జ్వరము, మొదలగునవి రాకుండా ఉండాలంటే, ముందు దోమలను మనందరమూ కలసి కృషి చేస్తేనే నియంత్రణ చేయగలమని ప్రతి కుటుంబం ప్రతి శుక్రవారం, ఫ్రై డే డ్రై డే, పాటిస్తే, దోమలను, గ్రుడ్లు, లార్వా, ప్యూపా, దశలోనే చంపి వేయగలుగుతామని ఆయన అన్నారు. ప్రతిఒక్కరు దోమ తెరలు వాడుకోవాలన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో అన్ని రకాల పరీక్షలు, మందులు ఉచితమని, ప్రభుత్వం ఉచితముగా అందించే సేవలను అందరూ ఉపయోగించు కోవాలని, పరిసరాలు, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ప్రతిఒక్కరు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో హెల్త్ అసిస్టెంట్, స్వామి రంగయ్య, ఏఎన్ఎం మాధవి, జ్యోత్స్న ఎల్‌హెచ్‌పి ఐశ్వర్య, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఉర్దూ యూనివర్శిటీలో పీజీ కోర్సులకు స్పాట్ అడ్మిషన్స్

విశాలాంధ్ర-కడప వైవీయూ : నగరంలోని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీలో 2024 - 25 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సుల్లో కన్వీనర్ కోటా కింద పరిమిత సంఖ్యలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్స్ కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. లోకనాథ బుధవారం తెలిపారు. యూనివర్సిటీలో 2024 - 25 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సుల్లో ఎం.ఎ. ఇంగ్లీష్, ఎం.ఎ. ఎకనామిక్స్, ఎం.ఎ. ఉర్దూ, ఎం.ఎస్.సి కంప్యూటర్ సైన్స్, ఎం.ఎస్.సి బాటని, ఎం.ఎస్.సి జువాలాజి, ఎం.ఎస్.సి ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ లో విద్యార్థులను స్పాట్ అడ్మిషన్స్ కింద చేర్చుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని రిజిస్ట్రార్ తెలిపారు. ఈ నెల 17 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ కార్యాలయంలో హాజరై ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్ పొందవచ్చని పేర్కొన్నారు. బాలికలకు యూనివర్సిటీ లో హాస్టల్ వసతిని కల్పిస్తున్నామని, అలాగే బాలురకు నగరంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళలో వసతి సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. కర్నూలు నగరంలోని నలుమూలల నుండి వచ్చే విద్యార్థులకు యూనివర్సిటీ బస్సు సౌకర్యం ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 8341511632, 9959758609 సంప్రదించగలరని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. లోకనాథ పేర్కొన్నారు.

పంచాయతీల ప్రణాళికలపై శిక్షణ తరగతులు :ఎంపీపీ వీరనారాయణరెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై పంచాయతీలో ఉపసర్పంచ్, ఇద్దరు వార్డు సభ్యులు, మహిళ సభ్యురాలు, మిగిలిన సభ్యులతో కలిసి రెండు రోజులు పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. అందులో భాగగానే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీలోని, ఉప సర్పంచ్ ఇద్దరు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శితో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా, హాజరైన (మండల పరిషత్, అధ్యక్షులు ఎంపీపీ,) చిలేకాం పల్లె, వీర నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశానికి అధ్యక్షు వహించిన, విస్తరణ అధికారి ఈవోపీఆర్డి రంగయ్య వహించారు. ఈ సందర్భంగా వీర నారాయణరెడ్డి మాట్లాడుతూ పంచాయతీకి మూల స్తంభాలు వార్డు సభ్యులు ఉప సర్పంచ్ అని పంచాయతీ అభివృద్ధి చెందాలన్నా వారితోనే సాధ్యమని ప్రతి పంచాయతీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని గ్రామాల అభివృద్ధి పై ప్రణాళికలను ఏర్పాట్లపై రెండు రోజులు పాటు ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగింది. శిక్షణలలో అధికారులు చెప్పే మాటలు విని గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేసుకోవాలని ఆయన తెలిపారు. మండల అభివృద్ధి అధికారి వెంగ ముని రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులతో గ్రామాల అభివృద్ధి కోసమే ప్రణాళికలు సిద్ధం చేసేందుకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే నేడు రేపు శిక్షణ తరగతులు ఉంటాయని శిక్షణ తరగతులు ప్రభుత్వం నుండి కొన్ని సూచనలను వార్డు సభ్యులకు, ఉప సర్పంచ్ లకు పంచాయతీ కార్యదర్శులకు సూచనలు ఇవ్వడం జరుగుతుందని వాటి సూచనల ద్వారా శ్రద్ధగా విని గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు పేర్కొన్నారు. గ్రామాలలో పారిశుద్ధం తాగినీటి సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ప్రతి వార్డు సభ్యుడు ఉపసర్పంచ్లు సర్పంచ్లు కలిసి అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు. కార్యక్రమంలో ఏవో మల్లి కార్జున, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

శాసనసభాపక్ష సమావేశంలో ఇంఛార్జి రూపానందరెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి లో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తెలుగుదేశంపార్టీ ఎంపీల, ఎమ్మెల్యే ల, ఎమ్మెల్సీ లతో మొట్టమొదటి సమావేశం పాల్గొన్నారు.పార్టీ సభ్యత్వాలు పెంచాలని సూచించారు.ఇంఛార్జి ల, ఎమ్మెల్యే ల పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు.పార్టీ క్యాడర్ తో పాటు మిత్రపక్షాలతో సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. నియోజకవర్గ అబివృద్ధిపై పలు అంశాలను ఇంఛార్జి ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి వివరించారు.

తుఫాన్‌తో నష్టపోయిన వారిని ఆదుకోవాలి-సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడి అతలాకుతలం చేసింది,ఈ తుఫాను వలన నష్టపోయిన ప్రజలను, వ్యవసాయ, ఉద్యాన పండ్లతోటలు రైతులను, కౌలు రైతులను దినసరి కూలీలను అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ప్రభుత్వాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.శుక్రవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ పంట నష్టపరిహారం తక్షణం మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. బొప్పాయి పంట దెబ్బతిని పోయిందన్నారు.పండ్ల తోటలు దెబ్బతిన్న రైతులను అన్నివిధాలా అదుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.విత్తనాలు, సేంద్రియ ఎరువులను ఉచితంగా మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇల్లు పడిపోయిన భాదితులకు పరిహారం మంజూరు చేసి ఆదుకోవాలన్నారు.పక్కా గృహం మంజూరు చేసి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలన్నారు.లేని పక్షంలో భాదితులకు అండగా నిలబడి సిపిఐ ప్రజా సంఘాల అద్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

వరద బాధితులను ఆదుకోవాలని :సిపిఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప మండల పరిధిలో గల అల్లూరి సీతారామరాజు నగర్ , చెంచు కాలనీలల్లో గురువారం అర్ధరాత్రి వరద నీరు లోతట్టు ప్రాంతాల్లోని కొన్ని ఇళ్లల్లోకి ప్రవేశించి తీవ్రంగా నష్టపోయారని, ఈ కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఐ నాయకులు కడప మండల తాసిల్దార్ నారాయణరెడ్డిని కోరారు. ఈ సందర్భంగా వారు గురువారం కడప తాసిల్దార్ కు వారి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ మాట్లాడుతూ స్థానిక 48 వ డివిజన్ పరిధిలో గల ఏ ఎస్ ఆర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాల దగ్గర పేదల నివాసం ఉంటున్న లోతట్టు ప్రాంత ఇళ్లల్లోకి పై ప్రాంతాల నుండి వరద నీరు ఉన్నట్టుండి అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఇళ్ళను చుట్టుముట్టి ఇళ్లల్లోకి ప్రవేశించాయన్నారు. ఆ వరద నీటిలు విషపురుగులు కూడా ఉన్న నేపథ్యంలో ఉండి రాత్రంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. తక్షణమా ప్రాంతంలో వరద నీటిని పారదోలెందుకు తగు చర్యలు చేపట్టి, వరద ప్రభావిత కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కేసీ బాదుల్లా, మునయ్య, లింగన్న, తిరుపాలు, వీరయ్య, బాధిత ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

అసాది వాండ్లపల్లిలో తాగు నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ నాగార్జునచారి...

విశాలాంధ్ర - వీరబల్లి : కూటమి ప్రభుత్వం సహకారంతో వీరబల్లి మండలం మట్లి గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు సర్పంచ్ సోమారపు నాగార్జున చారి.శుక్రవారం అసాధివాండ్ల పల్లిలో ఇటీవలే వేసిన పంచాయతీ నిధులతో ఇటీవలే వేసిన త్రాగు నీటి బోరుకూ గ్రామస్తులతో కలిసి మోటారు ఏర్పాటు చేసి పల్లే ప్రజలకు నీటి సమస్యను పరిష్కరించారు. రాగులేటి సమస్యను పరిష్కరించిన మండల అధికారులకు సర్పంచ్ సోమారపు నాగార్జున గారికి ధన్యవాదాలు తెలియజేశారు ఆఊరి ప్రజలు..గ్రామ ప్రజాసమస్య శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఆర్ లోకేష్, ఆశాదిపల్లి వెంకటేష్, గంగయ్య, కనితి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎపిజెన్‌కోలో ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలి

ఆర్‌టిపిపి భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలి

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి గంగా సురేష్

విశాలాంధ్ర-కడప రూరల్ : జెన్ కో ఆధ్వర్యంలోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని, ఆర్ టి పి పి భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి వి. గంగా సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రా. రా గ్రంథాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలో దాదాపు 2500 పై చిలుకు ఉద్యోగ ఖాళీలు ఉన్నాయన్నారు ఇందులో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 387, జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ 1761 , జూనియర్ అకౌంటెంట్ ఆఫీసర్ 33, జూనియర్ అసిస్టెంట్ 87 వీటితో పాటు మరిన్ని ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయన్నారు అధికారంలోకి రాగానే ఖాళీలు భర్తీ చేస్తామని కూటమి (టిడిపి జనసేన బిజెపి) ఎన్నికల్లో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు . విద్యుత్ ఉత్పత్తి శాఖలో చాలా ఏళ్లుగా ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు ప్రతి సంవత్సరం డిగ్రీ పట్టభద్రులు వేలాదిమంది కళాశాల నుండి బయటకు వస్తున్నా

వారికి ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు లేక దిక్కుతోచని పరిస్థితుల్లో ఆందోళనకు గురి అవుతున్నారు. రాయలసీమ ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఆర్ టి పి పి)ఏర్పాటు కోసం రైతులు భూములు ఇచ్చారు వారికి పరిహారంగా 50% ఉద్యోగాలు కల్పించాలని జీవో నెంబర్ 98లో స్పష్టంగా చెబుతున్నా జెన్ కో యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అమలు చేయలేదన్నారు జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ (జె పి ఎ)దాదాపు 300 పైగా ఖాళీలు ఉన్నా భర్తీ చేయకుండా కాలేదా పని చేస్తుందన్నారు గత ప్రభుత్వంలో అక్రమంగా 39 మందిని ఉద్యోగంలో చేర్చారన్నారు.భూముల కోల్పోయి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక బతుకు దిన దిన గండం గా మారిందన్నారు. భూముల కోల్పోయిన వారికి వెంటనే ఉద్యోగాలు కల్పించి భూ నిర్వాసితులకు నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి దస్తగిరి, నగర సహాయ కార్యదర్శి సంజయ్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : మండలంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠినంగా శిక్షిస్తామని మద్యం ప్రియులను ఒంటిమిట్ట ఎస్సై శివప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం కోదండరామకాలనీ పెట్రోల్ పంపు వెనుకల సాలాబాద్ గ్రామాలలో పద్యం సేవించే ప్రాంతాలను గుర్తించి వాటిని డోజర్ తో శుభ్రం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం ప్రియులు మద్యం సేవించడం నిషేధమన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ వార్డు మెంబర్‌లకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : మండలంలోని ఉపసర్పంచ్ లో వార్డ్ మెంబర్లకు శిక్షణ తరగతులను ఒంటిమిట్ట ఎంపీడీవో సోమశేఖర్ ఈఓఆర్డి ప్రసాద్‌లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీజీ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సర్పంచ్లు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, మల్లికార్జున, శివకుమార్, జీవన్ కృపా చంద్ర, భావన, ఉప సర్పంచులువార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

శివ సూర్య హైస్కూల్‌కు బబూల్ ట్యాప్ వాటర్ ఫ్రిజ్ వితరణ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణం సాయినాధపురం లోని శివసూర్య హైస్కూల్‌కు బబూల్ ట్యాప్ వాటర్ ఫ్రిజ్ (కూల్ ఫ్రిజ్)ను 2000 సంవత్సరం పూర్వ విద్యార్థులు గురువారం వితరణ చేసి నట్టు శివ సూర్య హైస్కూల్ పూర్వపు కరెస్పాండెంట్, ప్రభుత్వ గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు లింగాల సూర్యనారాయణ రెడ్డి మరియు ప్రస్తుత కరెస్పాండెంట్ యస్ పోతులూరయ్య, యస్. భాస్కర్ లు తెలిపారు. కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

గోపూజలో పిట్‌పర్సన్ శంకర్ బాలాజీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు ఉదయం భక్తులతో కలిసి ఆలయ ప్రాంగణంలో నిత్య గోపూజ కార్యక్రమాన్ని చేపట్టిన, వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ ఫిట్ పర్సన్, శంకర్ బాలాజీ భక్తులతో కలిసి గోపూజ కార్యక్రమం ఆలయ అర్చకులు, పవన్ స్వామి ఆలయం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ గోపూజ పూజా కార్యక్రమానికి భక్తులు పాల్గొని గోమాతకు ప్రత్యేక పూజలు చేపట్టి సకల దోషాలు నివారణార్థం తొలిగిపోతాయని భక్తులు యొక్క నమ్మకంతో పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయం సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార చట్టంపై అవగాహన :వ్యవసాయ అధికారి శ్రీదేవి

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులతో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి మాట్లాడుతూ కార్యాలయ ఆవరణలో సమాచార హక్కు బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. సెక్షన్ 7 (1) ప్రకారం దరఖాస్తు స్వీకరించిన నాటి నుండి 30 రోజులలోపు అడిగిన సమాచారాన్ని ఇవ్వాలని తెలియజేశారు. సెక్షన్ 8(1) ప్రకారం సమాచారం బహిర్గతం నుండి మినహాయించిన సమాచారం ను గూర్చి తెలియజేయడం జరిగింది. సెక్షన్ 19 (1) ప్రకారం పై స్థాయి అధికారులకు అప్పీలు చేసుకోవాలని తెలియజేశారు.

గుండ్లకుంటకట్టను పరిశీలించిన తహశిల్దార్

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని కసి రెడ్డి గారి పల్లి పంచాయతీ సుగాలి బిడికి సమీపంలో ఉన్న గుండ్లకుంట కట్టను శుక్రవారం తాసిల్దార్ రామాంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా గత రెండు. మూడు. రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గుండ్లకుంట చెరువు నిండే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కట్ట కు రంద్రం పడిందని రైతులు ప్రజలు తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే కట్ట పైకి వచ్చి కట్టాను పరిశీలించారు. అనంతరం ఆయన చెరువులోకి నీరు ఎటు నుంచి వస్తాయని రైతులను అడగగా కొకోన నుంచి నీరు చెరువుకు చేరుతుందని రైతులు ప్రజలు ఆయన తెలిపారు. కొ కోన నుంచి వంక వస్తుందని ఈరోజు రాత్రి కల్లా చెరువు నిండుతాయని వారు తెలిపారు. ఈ చెరువు నిండిందంటే కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ చెరువు ద్వారా ఈర్లకుంట. నీలకంఠరావుపేట పెద్ద చెరువు కు. నీరు వస్తాయని అన్నారు. ఈ కట్ట తెగిపోతే సాగు భూములన్ని బీడుగా అవుతాయని వారు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై అక్కడే ఉన్న ఎంఐ జేఈ మహబూబాషాకు కట్ట మరమ్మతులను చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కట్ట మరమ్మతులు చేపడితే చెరువు కింద ఉండే ఆయకట్ట రైతులు పంటలు సాగు చేసుకునే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఆయన వెంట వీఆర్వోలు నరసింహులు. రాధిక. ఎం ఐ జేఈ మహబూబ్ బాషా రైతులు పాల్గొన్నారు.

మేకలు గొర్రెలతో నట్టల నివారణ :పశు వైద్యాధికారి నిత్యానంద

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని పలుగురాళ్లపల్లె పంచాయ తీలో ఉన్న గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధకశాఖ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఉత్తర్వుల మేరకు కొన్ని మండలాలలో అన్ని గ్రామ పంచాయతీల ఉన్న గ్రామాల వారిగా మూగజీవులకు వర్షభావనలతో మూగజీవాల యాజమాన్యం నష్టపడకుండా ప్రభుత్వం పశువైద్యశాల నుండి మందులు ఉచితంగా మూగజీవాలకు వైద్య పరీక్షలను నిర్ణయించడం జరుగుతుందని పశు వైద్యాధికారి నిత్యానంద పేర్కొన్నారు.నట్టల నివారణ మందులను మేకలకు గొర్రెలకు బాహ్యపరాన్న జీవులకు అన్ని నిర్మూలింప బడి గొర్రెలు వ్యాధి బారినపడకూండా ఉంటాయి. పునరుత్పత్తి సామర్థం పెరుగుతుంది. పిల్లలకు వేగంగా ఎదిగి తొందరగా అధికంగా బరువుకు వస్తాయి.కావున గొర్రెలు పెంపకదారులు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని పశు వైద్యుని సూచనలు ప్రతి మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులు జీవాలకు వేయాలని ఆయన తెలిపారు.

కరెంటు ట్రూ అప్ చార్జీలు వినియోగదారులపై మోపవద్దు

విశాలాంధ్ర-వేంపల్లి: ముఖ్య మంత్రి మాటలకు,చేతలకు పొంతన లేదని టిడిపి కూటమి అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచం.ఇంకా తగ్గిస్తాం అని,వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే జీవో 22 ను రద్దు చేస్తామని ఎన్నికల సందర్భంగా టిడిపి కూటమి హామీ ఇచ్చినట్లు ఏఐసిసి ముఖ్య అధిక ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 4 నెలలు దాటినా జీవో 22 ను రద్దు చేయలేదన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో 2022-23కు రు 8114 కోట్లు,2023-24కు రు 11826 కోట్లు అదనపు భారం విద్యుత్ వినియోగదారుల మీద వేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందని వెల్లడించారు. అధికారం లోకి వస్తే 20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. 4 నెలలు దాటినా 20 ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పోస్ట్ 4 నెలలుగా ఖాళీగా వుంది.అందువల్ల నోటిఫికేషన్లు, షెడ్యూల్లు విడుదల కావడం లేదు.వాయిదా పడ్డ గ్రూప్1,2 పరీక్షల నోటిఫికేషన్లు రాలేదు.21 రకాల పరీక్షలు పెండింగ్ లో ఉన్నాయి.లక్షలాది మంది నిరుద్యోగ యువత వేల రూపాయలు ఖర్చు పెట్టి శిక్షణ తీసుకుంటూ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తానని చంద్ర బాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. .2023 డిసెంబర్ 4 న కేంద్ర ప్రభుత్వం కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడకు సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని మంజూరు చేయగా చంద్ర బాబు ప్రభుత్వ 2024 సెప్టెంబర్ 24 న జీవో 56 ద్వారా దీనిని అమరావతికి తరలించడం దుర్మార్గమైన చర్య.అన్నారు. .ట్రూ అప్ చార్జీల భారం విద్యుత్ వినియోగదారుల మీద మోపవద్దు..వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే జీవో 22 ను రద్దు చేయాలి..పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పోస్టును వెంటనే భర్తీ చేసి నోటిఫికేషన్లు విడుదల చేయాలి.4.జీవో 56 ను రద్దు చేసి సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడలోనే కొనసాగించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఇద్దరిపై వరకట్న వేధింపుల కేసు నమోదు

విశాలాంధ్ర-మదనపల్లె : ఓ వివాహిత ఫిర్యాదు మేరకు ఇద్దరిపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు టూటౌన్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు మదనపల్లె పట్టణం రామారావుకాలనీకి చెందిన రెడ్డిబూకు నాలుగేళ్ల కిందట బళ్లారి సమీపంలోని వసకోటకు చెందిన అల్తాఫ్ తో వివాహమైంది. వివాహానంతరం మదనపల్లెలోని రామారావుకాలనీలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఈక్రమంలో అల్తాఫ్ ఆటోడ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే భర్త, అత్త షాహీనాలు కొద్దిరోజులుగా రెడ్డిబూను అదనపుకట్నం కోసం వేధించడం, చిత్ర హింసలకు గురి చేస్తుండడంతో బాధితురాలు శుక్రవారం టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు భర్త, అత్తలపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని స్థానిక వైఎంఆర్ కాలనీ నందు పెద్దమ్మ చెట్టు వద్ద నీరు నిల్వ ఉన్న ప్రాంతాన్ని శుక్రవారం నాడు మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున పరిశీలించి శుభ్రం చేయించారు. అదేవిధంగా ఖాదర్‌హుస్సేన్ మస్జీద్ వద్ద ఉన్న కాలువను పరిశీలించి ఆ కాలువను వెంటనే నిర్మాణం కొరకు సంబంధిత ఇంజనీరింగ్ విభాగం వారిని అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. కోనేటి కాల్వ వీధి నందు రాముని దేవాలయం ఎదురుగా ఉన్న పాయింట్‌ను పరిశీలించి సంబంధిత శానిటేషన్ సిబ్బందిని అక్కడ చెత్తను తొలగించ వలసిందిగా ఆదేశించారు. దొరసాని పల్లె ఛానల్ నందు సిల్ట్‌ను తొలగించవలసిందిగా సంబంధిత ఇంజనీరింగ్ విభాగము వారిని ఆదేశించారు. అదేవిధంగా ఒక్కొక్క డివిజన్‌లో 3 సచివాలయముల శానిటేషన్ వర్కర్స్ కలిపి మధ్యాహ్నం సమయమున గ్యాంగ్ వర్క్ ఏర్పాటుచేసి ఒక్క సచివాలయం నందు ఉన్న కాలువలలోని పూడిక తీయవలసిందిగా ఆదేశించారు.

మిట్స్‌లో ఆర్థిక విద్య పై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల నందు ఎం.బి.ఏ విభాగము వారు యువ పౌరులకు ఆర్థిక విద్యపై రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా డాక్టర్ ముజాహిద్ అలీ, అసిస్టెంట్ ప్రొఫెసర్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ మరియు రిసోర్స్ పర్సన్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ నేటి వేగవంతమైన ప్రపంచంలో ఆర్థిక అక్షరాస్యత కీలకమైన జీవిత నైపుణ్యంగా మారింది, ముఖ్యంగా వేగవంతమైన సాంకేతిక పురోగతులు మరియు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక ప్రకృతి దృశ్యాల ద్వారా భవిష్యత్తులోకి అడుగుపెడుతున్న యువ పౌరులకు ఈ కార్యక్రమమని ఆయన అన్నారు. ముఖ్యంగా యువకులు వర్క్‌ఫోర్స్‌లోకి ప్రవేశించడం, విద్యార్థుల రుణాలను నిర్వహించడం మరియు ముఖ్యమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభించడంతో మంచి ఆర్థిక విద్య ప్రారంభం అవుతుందని అనవచ్చు. పెరుగుతున్న జీవన వ్యయాలు, క్రెడిట్‌పై ఆధారపడటం మరియు డిజిటల్ ఫైనాన్షియల్ ప్లాట్‌ఫారమ్‌ల పెరుగుతున్న ప్రభావంతో, యువతకు వారి ఆర్థిక భవిష్యత్తును సురక్షితంగా ఉంచే సమాచార నిర్ణయాలు తీసుకోవడానికి వీటిపై అవగాహన ఎంతో అవసరం అని అన్నారు. మనదగ్గర ఉన్న డబ్బు ను రాబడి రావడానికి గల మార్గాలను మరియు మ్యూచువల్ ఫండ్స్, ప్రత్యామ్నాయ పెట్టుబడి, పెట్టుబడిదారుల రక్షణ మొదలైన వాటిని విద్యార్థులకు వివరించారు. వీటిపై ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగా ఉన్నాయని ఆయన అన్నారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి, కో ఆర్డినేటర్ డాక్టర్ కె.ఎస్ కృష్ణ పాల్గొన్నారు.

లింగాలలో ఉత్సాహంగా పల్లెపండుగ

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం లింగాల గ్రామంలో శుక్రవారం పల్లెపండుగ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కింద చేపట్టే పనులకు సంబంధించి ఈ రోజు రెండు సిమెంట్ రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ జ్యోతి, ఏ పీ ఓ గంగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణరెడ్డి, ఈ సీ భాస్కర్, సైట్ ఇంజనీర్ నారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాబు, సచివాలయం సిబ్బంది పుల్లమ్మ, సంజీవ్, అంగన్వాడి సిబ్బంది , టిడిపి నాయకులు అలవలపాటి తిరుపాల్ రెడ్డి , భోగతి సూర్య ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

విత్తన శనగల పంపిణీ ప్రక్రియ పరిశీలన

విశాలాంధ్ర-లింగాల: మండలంలోని కామసముద్రం రైతు సేవ కేంద్రం పరిధిలోని దొండ్లవాగు గ్రామంలోశుక్రవారం రాయితీ విత్తన శనగల పంపిణీ ప్రక్రియను వ్యవసాయాధికారి రమేష్ పరిశీలించారు. శనగ విత్తన నాణ్యతను రైతులతో కలిసిఆయన పరిశీలించి విత్తన నమోదు చేసుకున్న రైతులకు వాటిని పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 1107 మంది రైతులకు గాను 1560 క్వింటాళ్ల శెనగలకు రైతులు నమోదు చేసుకోగా 319.80 శెనగ విత్తనాలను పంపిణి చేశామన్నారు. అలాగే విత్తనాలు తీసుకునేటప్పుడు కూడా రైతులు వేలిముద్రలు వేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర ఇన్చార్జి హరిత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-మదనపల్లె : రామాయణం సృష్టికర్త శ్రీవాల్మీకి మహర్షి జయంతి రోజును ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని ఆ సంఘం నేతలు డిమాండ్ చేశారు. వాల్మీకి మహాసేన ఆద్వర్యంలో గురువారం నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలు విజయ వంతమైన సందర్భంగా శుక్రవారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నల్లబోతుల సుదర్శన్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరికృష్ణలు మాట్లాడుతూ మదనపల్లెలో వాల్మీకులు ఏకతాటిపైకి రావడం హర్షనీయమన్నారు. ఇదే ఐకమత్యంతో మలి దశ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే వాల్మీకి జయంతి నాటికి వాల్మీకులను ఎస్టీ లో చేర్చే ప్రక్రియను పూర్తి చేసేవిధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. వాల్మీకి సంఘం నేతలు, వాల్మీకి కులస్తులు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వాల్మీకి జయంతిని ప్రభుత్వమే ఘనంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా వాల్మీకుల ఎస్టీ సాధన పునరుద్ధ రించడంతో పాటు, వారి సమస్యలు, డిమాండ్ల సాధనకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు బొగ్గిటి కృష్ణమూర్తి, శ్రీనివాసులు, సాకే కృష్ణమూర్తి, రామకృష్ణ, మల్లప్ప, గోపి, సుస్మిత్, తదితరులు పాల్గొన్నారు.

రేపు బీసీ సమాఖ్య జనరల్ బాడి సమావేశం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈ నెల 20వ తేదిన ఆదివారం(రేపు) పట్టణంలోని స్థానిక నందిని మార్కెట్‌లో సాయంత్రం 5గంటలకు జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వహణ అధ్యక్షుడు గౌడుగు గుర్రప్ప, రామారావులు పేర్కొన్నారు. శుక్రవారం నాడు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జనరల్ బాడి సమావేశ శాశ్వత సభ్యులతో సమాఖ్య అభివృద్ధి సంఘ సేవ గతంలో జరిగిన జనరల్ బాడి సమావేశంలో జరిగిన చర్చలు, తీర్మానాలు, వర్గం పునర్నిర్మాణము, కొత్త పాలకవర్గాన్ని ఎన్నుకొనుట, ఎన్నికలకు వెళు ట గురించి చర్చిస్తామన్నారు. అలాగే ఎన్నికలకు వెళ్లుట, శాశ్వత సభ్యుల ద్వారా చర్చలు జరిపి ఆమోదించుట కొరకు సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నామన్నారు. సభ్యుల ద్వారా చర్చలు జరిపి ఆమోదించుట కొరకు ఈ సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఈ సమావేశానికి అందరు హాజరు కావాలన్నారు.

ఫ్యాకల్టీ వెల్ఫేర్ అసోసియేషన్

ప్రెసిడెంట్‌గా అనిల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఏపీ ట్రిపుల్ ఐటీ లో ఉన్న రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయం యొక్క కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఆర్కే వ్యాలీ లో సివిల్ ఇంజనీరింగ్ భాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ బొజ్జా అనిల్ కుమార్ రెడ్డిని కాంట్రాక్ట్ అధ్యాపకులు ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ అధ్యాపకుల యొక్క సమస్యల కోసం పోరాడతానని కాంట్రాక్ట్ అధ్యాపకులను శాశ్విత అధ్యాపకులుగా నియమించేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారి చేయాలన్నారు. అప్పటివరకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వైస్ ప్రెసిడెంట్ ఒంగోలు,ప్రధాన కార్యదర్శి డాక్టర్.కోటీశ్వరరావు, శ్రీకాకుళం, జాయింట్ సెక్రటరీ తేజ కిరణ్, శీకాకుళం. ఆరగ్గానిజింగ్ సెక్రటరీ గా నిర్మల కుమారిలు ఎన్నికైనట్లు అధ్యాపకులు తెలిపారు.

22న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడ్యాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా కార్యక్రమం ద్వారా ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్, అమర రాజ (గ్రూప్, ఇన్నొవ్ సోర్స్)(ఎస్‌బిఐ కార్డ్స్) వంటి ప్రముఖ 3 కంపెనీలలో ఉద్యోగాల కొరకు గవర్నమెంట్ పాలిటెక్నిక్ నందు 22వ తేదిన ఇంటర్వ్యూలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ బాబు తెలిపారు. ప్రొద్దుటూరు మరియు వైఎస్ఆర్ కడప జిల్లా నందు పనిచేయుటకు 10, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా చదివి 18 నుండి 30 సంవత్సరముల వయస్సు కలిగిన యువతి, యువకులు అర్హులని తెలిపారు. వేతనము నెలకు రూ.10వేల నుండి రూ.20వేల వరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మరిన్ని వివరాలకు మరియు రిజిస్ట్రేషన్ కొరకు 88862 97300 అనే నంబరుకు సంప్రదించాలని కోరారు.

టీడీపీ కేంద్ర కార్యాలయ సమావేశంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర- పీలేరు : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇంఛార్జులు, ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశం అయ్యారు.ఈ నేపథ్యంలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చి 5 నెలలు పూర్తి అయిన తరుణంలో పీలేరు నియోజకవర్గంలోని టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పలు పథకాలను పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతం,పలు పథకాల అభిర్దిద్ధికి శ్రీకారం చేపట్టినట్లు తెలిపారు. సీఎం.చంద్రబాబు సమావేశంలో తెలిపిన ప్రతి అంశాన్ని పాటించి పీలేరు నియోజకవర్గంలో టీడీపీని బలమైన క్యాడర్ గా నిలబెట్టుతామని పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

కల్లూరు గ్రామంలో పల్లె పండుగ

రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం జరిగింది. కల్లూరు గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ నాయకులు నిరంజన్ రెడ్డి, గోపినాథ్ యాదవ్, తాటి శ్రీనివాసులు, గోర్ల నరసింహారావు, జయరాజ్, బాలరాజు, పంచాయతీ రాజ్ ఏఈ గణేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక

విశాలాంధ్ర- రామసముద్రం: ఆదివారం రామసముద్రం జెడ్పీ హైస్కూల్ లో 1987.88 వ సంవత్సరం 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం జరగనున్నట్లు కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి వెంకటరమణ రెడ్డి, కోశాధికారి నరేంద్ర రెడ్డి తెలిపారు.ఆదివారం రామసముద్రం లోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో జరిగిన సమావేశంలో వీరు మాట్లాడుతూ,1987.88 వ సంవత్సరం దాదాపు 103 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఇదే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నామని తమతో పాటు చదువుకున్న కొందరు మేటి రైతులుగా,కొందరు ప్రభుత్వ ఉద్యోగులు గా,మరి కొందరు ప్రైవేటు సంస్థల లో మంచి ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు కొందరు సొంత వ్యాపారాలు చేసి స్థిరపడినారు. ఆత్మీయ సమావేశం ఈ ఏడాది తోనే ముగియకుండా మరిన్ని సంవత్సరాల ఇలానే కొనసాగాలని వారు తెలిపారు.ఈ ఆత్మీయ సమావేశంకు ముఖ్య అతిథులుగా పాఠాలతో పాటు మంచి మార్గంలో నడిపిన గురువులు రాబోతున్నారు.వారికి అపూర్వ స్వాగతం పలికేందుకు మనతో పాటు చదువుకున్న అందరూ తప్పకుండా రావాలని కోరారు.ఈ ఆత్మీయ సమావేశం ఉదయం 8 గం నుండి సాయంత్రం 7 గంటల వరకు రామసముద్రం లోని టిటిడి కళ్యాణ మంటపం జరుగుతున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల ఆయాలకు పెండింగ్ జీతాలు చెల్లించాలి:సిపిఐ

విశాలాంధ్ర- పీలేరు : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న (స్వీపర్లు) ఆయాలకు పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయాల పీలేరు మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పాఠశాలలు ప్రారంభం కాకముందే పాఠశాలల గదులు ఆవరణాలను, టాయిలెట్లను శుభ్రం పరుస్తున్న ఆయాలకు కేవలం ఆరు వేల రూపాయలు ఇస్తూ మహిళా ఆయాల శ్రమను దోచుకుంటున్నారని శ్రమకు తగ్గ జీతాలు లేవని ఏళ్ల తరబడి జీతాలు పెంచకుండా పనులు చేయించుకుంటున్నారని పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో పాలక ప్రభుత్వం వేతనాలు పెంచి ఆయాల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.నిరుద్యోగులకు ఇచ్చే అరకొర జీతాలు కూడా నెల నెలా ఇవ్వకపోవడంతో దానినే నమ్ముకుని జీవిస్తున్న వారి కుటుంబ పోషణకు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయాలకు విద్యాశాఖ జిల్లా స్థాయి అధికారులు గుర్తింపు కార్డులు, యూనిఫాం ఇవ్వాలని కోరారు.విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో అదనంగా ఆయాలను నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నర్సింహులు, వేణు గోపాల్ రెడ్డి,ఆయాల వర్కర్స్ యూనియన్ నాయకులు యశోదమ్మ, శ్రీలక్ష్మి, వెంకటరత్నమ్మ, నీలావతి తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ సాహిత్యానికి

పెద్దదిక్కు కవి విశ్వనాథ సత్యనారాయణ: జెవివి

విశాలాంధ్ర-వేంపల్లి: సాహిత్య రంగంలో సంప్రదాయ సాహిత్యానికి పెద్దదిక్కు కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ అని జనవిజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి సనావుల్లా కొనియాడారు. విశ్వనాథ సత్యనారాయణ వర్ధంతిని పురస్కరిం చుకుని శుక్రవారం ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ 20వ శతాబ్దంలో తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత అన్నారు. తెలుగు సాహిత్యంలో పెద్దదిక్కుగా ప్రత్యేకించి ఆయన చేపట్టని సాహిత్య ప్రక్రియ లేదన్నారు. కావ్యాలు, కవితలు, నవలలు, నాటకములు, పద్యకావ్యములు, ప్రయోగములు, విమర్శలు, వ్యాసములు, కథలు చరిత్రలు, ప్రతిభలు జగమెరిగిన సత్యమన్నారు. ఆయన మాటల్లోనే నాను రాసిన పద్యములు సంఖ్య, సుమారు 25వేలు దాకా ఉండవచ్చన్నారు. గేయం రాసినా, పద్యం రచించినా ముక్తం రాసినా, మహా కావ్యాన్ని రచించినా విశ్వనాథ కృతిలో ఆయనదైన ఒక వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుందన్నారు. విశ్వనాథ సత్యనారాయణ ఫోటో ఉన్న తపాలా బిళ్లను గుంటూరు నగరంలో ప్రముఖులు విడుల చేశారన్నారు. తన సంప్రదాయాలకు అనుగుణంగా ఆంధ్రజాతి ఆయనకు కవి సామ్రాట్ బిరుదుతో సత్కరించడం గొప్ప విశేషమన్నారు. 1964లో ఆంధ్ర విశ్వకళాపరిషత్ కళాప్రపూర్ణతో సన్మానించిందన్నారు. 1970లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్థాన కవిగా గౌరవించిందన్నారు.1970లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో గౌరవించి జ్ఞానపీఠ అవార్డు పొందిన తొలి తెలుగు రచయిత అన్నారు.1976 అక్టోబరు 18వ తేదీన ఆయన పరమపదించారని సనావుల్లా పేర్కొన్నారు.

రాజీవ్ రైతు బజారును సందర్శించిన ఏడి

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక రైతు బజారును శుక్రవారం ఏడి మార్కెటింగ్ త్యాగరాజులు సందర్శించారు. అక్కడ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గ పరిధిలోగల రైతులు వారు పండించే పంటలను నేరుగా ఎటువంటి రుసుము లేకుండా తెచ్చి అమ్ముకొనుటకు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తుకు పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఆధార్ జిరాక్స్ భూమి 1బి జతపరిచి మీ గ్రామంలో ఉండే రైతు సేవ కేంద్రాలలో గాని లేదా నేరుగా రైతు బజారు మదనపల్లిలోగాని ఇవ్వాలని తెలియజేశారు.

రోగాల బారిన నుండి

హరిజనవాడ ప్రజలను కాపాడాలి

సిపిఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని 16వ వార్డు హరిజన వాడకు చెందిన ప్రజల ఇండ్లలోకి డ్రైనేజి వాటర్, వర్షపు నీరు వచ్చి తీవ్రమైన దుర్గంధాల మధ్య జీవనం సాగిస్తున్నారని సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు అన్నారు. శుక్రవారం సిపిఐ బృందం ఈ ప్రాంతాలలో పరిశీలన చేపట్టింది. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ కాలువ నిర్మాణం సరిగా చేపట్టలేదని ఈ మురుగు నీరు కొత్తపల్లి కాలువలోకి పోవడానికి 20అడుగుల కాలువ నిర్మాణాన్ని చేపట్టకపోవడం మూలంగా మురుగునీరు తిరిగి వీరి ఇంటి ముందరే నిలుస్తున్నాయని మరో వైపు కాలువల ఎత్తు పెంచి సిమెంట్ రోడ్డు ఎత్తును పెంచకపోవడం మూలంగా చిన్నపాటి వర్షానికి మొత్తం నీళ్లన్ని ఇళ్లలోకి వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఈ 18వ వార్డు సచివాలయానికి అభివృద్ధికై 20లక్షల రూపాయలు విడుదల అయ్యాయని అయితే ఈ సొమ్ము అస్తవ్యస్థ పరిసరాలు ఉన్నటువంటి ఈ ప్రాంతంలో అభివృద్ధి కాకుండా కుల వివక్షతతో మరో ప్రాంతానికి మళ్లించారని పర్యవసానంగా ఈ వర్షాలకు పక్కనే ఉన్న స్మశానంలో నీళ్లు అన్ని వీరి ఇళ్లలోకి రావడంతో పాములు, పురుగులతో జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ మురికి నీళ్లలోనే ఉండటంతో ప్రజలు తమ ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని ఇంతవరకు స్థానిక వాటి కౌన్సిలర్‌గాని అధికారులు కానీ పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు. కమ్యూనిటి హెల్త్ సెంటర్ అప్పుల వరకు పరిమితమై పూర్తి నిర్మాణం లేకపోవడంతో రెండేళ్లుగా నిరుప యోగంగా మారిందని మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చేసి హరిజనవాడ ప్రజల పట్ల బాధ్యతతో విధులు నిర్వహిం చాలని లేనిపక్షంలో సిపిఐగా ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ పరిశీలన బృందంలో సిపిఐ ఏరియా నాయకులు మచ్చ శ్రీను, అనిమెల దస్తగిరి, ఏఐవైఎఫ్ సూర్య పాల్గొన్నారు.

మాదిగలపై దాడి అప్రజాస్వామికం: ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర-కడప: మాదిగలపై దాడి అప్రజాస్వామికమని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామంలో దాడికి గురైన మమ్మే భార్గవ కుటుంబ సభ్యులను శుక్రవారం వారు పరామర్శించారు. అంతకు ముందు పులివెందుల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలపై భౌతిక దాడులకు దిగడం క్షమించరాని నేరమన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ౣ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కొళ్ల భాస్కర్. రాష్ట్ర కార్యదర్శి అల్లూరి రమణ. పులివెందుల తాలూకా ఇంచార్జ్. గంగరాజు. పులివెందుల తాలూకా అధ్యక్షులు. బోనం గంగాధర్. పులివెందుల తాలూకా ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు. బోనాల గోపాల్. పులివెందుల తాలూకా ఉపాధ్యక్షులు లింగాల రవి. పులివెందుల తాలూకా ప్రధాన కార్యదర్శి సాకే రామచంద్ర. పులివెందుల మండల కార్యదర్శి. చక్రపాణి. ఖాదర్ బాదర్ హరి. ఎం ఆర్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పాలసీ మార్చకపోతే పోరాటం తప్పదు

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరిక

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఇసుక మద్యం పాలసీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపే విధంగా ఉన్నదని పాలసీ మార్చకపోతే పోరాటం తప్పదని శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇసుక, మద్యం, భూమి గనులు కేంద్రీకృతం చేసి దోపిడీ చేశారని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, ఎదిరించిన వారిపై దాడులు, అడ్డుకున్న వారిని చంపడానికి కూడా వెనకాడ లేదని దాని పర్యవసానం 2024 సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని రాజకీయ సమాధి చేశారన్నారు. తాము అధికారం లోకి వస్తే గత ప్రభుత్వ తప్పిదాలను తాము చేయబోమని చెప్పి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం 100 రోజుల పాలనలో తీసుకువచ్చిన ఇసుక పాలసీ ప్రజల పాలిట శాపంగానూ, ఇంటి నిర్మాణం చేసుకునే వారికి పెను భారంగాను మారిందన్నారు. గత ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక 5000 రూపాయలకు వచ్చేదని, ప్రస్తుత ప్రభుత్వంలో జిల్లాలో ఏర్పాటు చేసిన ఇసుక క్వారీల నుండి ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నట్లు చెబుతున్నప్పటికీ నిర్వహణ ఖర్చుల పేరుతో ఒక టన్ను ఇసుక 340 నుండి 370 రూపాయలు వరకు వసూలు చేయడం వల్ల పెరసి ట్రాక్టర్ ఇసుక 6000 నుండి 7000 రూపాయలు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని పర్యవసానం నిర్మాణ రంగం పైన తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మద్యాన్ని కారు చౌకగా అందుబాటులోకి తెస్తున్నారంటూ జనాభా ప్రాతిపదికన మద్యం షాపులకు అనుమతి మంజూరు చేసి నిబంధనలను సరళతరం చేసి 24 గంటలు మద్యం అమ్మే విధంగా పక్కా ప్రణాళికతో అధికార పార్టీ నేతల కమిషన్ల ఒప్పందాలతో షాపులు ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుత మద్యం పాలసీ ప్రజల మాన ప్రాణాలకు ఉప్పు తెచ్చే విధంగా ఉన్నదని దీన్నిబట్టి ఇసుక మద్యం పాలసీలో ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వారన్నారు. ఇక మిగిలిన భూమి గనులు పాలసీపై తీసుకునే నిర్ణయం ప్రస్తుత ప్రభుత్వం పై ప్రజలకు ఉన్న భ్రమలు తొలగిపోతే ప్రజా పోరాటాలు బలపడతాయన్నారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసిబాదుల్లా వి గంగా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర -అట్లూరు : గ్రామాలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బిజెపి నియోజకవర్గ అభ్యర్థి బొజ్జ రోషన్న లుపేర్కొన్నారు. శుక్రవారం పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున్ రెడ్డి, సర్పంచ్ సుధా, మండల మాజీ పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి ల ఆధ్వర్యంలో కొండూరు గ్రామం మెయిన్ రోడ్ సమీపాన బీసీ కాలనీ వద్ద సిమెంట్ రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ కింద సీసీ రోడ్లు అవసరమైన చోట డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు సుమారు రూ.40.5 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం గ్రామాలలో పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో ఏఏ పనులు అవసరమో వాటిని అధికారులు గుర్తించి ఆ పనులు చేపట్టేందుకు వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో భాస్కర్ బాబు, డి ఇ సూర్యనారాయణ రెడ్డి, మండల నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య, తెలుగు యువతఅధ్యక్షులు జై కృష్ణారెడ్డి, సర్పంచ్ రమణ. పెద్ద ముని రెడ్డి పోత్త పి నరసింహ, నర్సారెడ్డి, నరసింహారెడ్డి, గంగిరెడ్డి, కాకి రిషికేశవ, లక్కిరెడ్డి నారాయణరెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, పి రాధాకృష్ణారెడ్డి, పి చిలిపి కృష్ణారెడ్డి,బత్తల వెంకటసుబ్బయ్య, పరమేష్ యాదవ్, మస్తాన్ యాదవ్ , మల్లి. ఈశ్వర్ రెడ్డి, బుర్రి, రాజా యాదవ్, పరుశురాముడు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

పల్లె పండుగతో గ్రామ స్వరాజ్యం అభివృద్ధి

మండలంలో 22 పనులు..రెండు కోట్ల 97 లక్షలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని 14 సచివాలల్లో రాష్ట్ర ప్రభుత్వం నిధులతో పంచా యతీ గ్రామాల అభివృద్ధి కొరకు ఉపాధి హామీ నిధులతో బ్రహ్మం గారిమఠం మండలానికి 22 వర్కులు సిసి రోడ్లు ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ రెండు కోట్ల 97 లక్షల రూపాయలతో పనులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే సోమిరెడ్డి పల్లె, సచివాలయం, నరసన్న పల్లె, తోట్లపల్లి, రేకలకుంట పంచాయతీలలో భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఆ ప్రాంతాల సర్పంచులు ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పల్లె పండగ కార్యక్రమం భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అందులో భాగంగానే, రేకలకుంట పంచాయతీకి, జెడ్ కొత్తపల్లి, తొమ్మిది లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. రేకలకుంట బాదాయపల్లె చీకటి వారి పల్లెకు, కోటి 20 లక్షల రూపాయలతో నరసన్న పల్లె ఏడు లక్షల రూపాయలతో సిసి రోడ్డుకు భూమి పూజ సోమిరెడ్డి పల్లె సిసి రోడ్డుకు 5 లక్షల రూపాయలు, తోట్లపల్లి పంచాయితీ పాపిరెడ్డి పల్లెసిసి రోడ్డుకు3 లక్షల రూపాయలు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ ఎపిఓ హరికృష్ణ, ఈసీ జగన్మోహన్ రెడ్డి వారి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, టీడీపీ నాయకులు ఎల్లటూరి సాంబశివరెడ్డి, కానాల మల్లికార్జునరెడ్డి, పూజా, శివ యాదవ్, సుధాకర్ యాదవ్, నాగ యాదవ్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాండ్లవరంలో సిసి రోడ్లకు భూమి పూజ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం జాండ్లవరం ఎస్టీ కాలనీ, బీసీ కాలనీలల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాచుపల్లి రామచంద్ర నాయుడు, మైదుకూరు టీడీపీ మండల అధ్యక్షులు భీమయ్య అద్వర్యంలో సీసీ రోడ్లు దాదాపు 7.4 లక్షలు నిర్మాణానికి భూమి పూజ జరిగినది. ఈ కార్యక్రమంలో మైదుకూరు తెలుగు యువత అధ్యక్షులు మాచుపల్లి రమేష్ నాయుడు, టీడీపీ మండల నాయకులు మాచుపల్లి శ్రీనివాసులు నాయుడు, సింహం మల్లయ్య నాయుడు, వెంకట నాయుడు, మాలికే చంద్ర బాబు నాయుడు, ముత్తూరు నాగ, గడ్డం ప్రతాప్, తువ్వపల్లి సర్పంచ్, పంచాయతీ రాజ్ డీఈ, ఎఈ గ్రామ సచివాలయ సిబ్బంది. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

3వ విడత 6.98ఎకరాలు భూ సేకరణ..కర్షకులతో డిప్యూటీ కలెక్టర్ చర్చలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విజయవాడ-బెంగుళూరు ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మాణం పనులలో భాగంగా ఎర్రగుంట్ల ప్రాంతంలో మూడవ విడత భూసేకరణకు సంబంధించి జాతీయ రహదారి (ఎన్‌హెచ్) ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి శుక్రవారం ఇక్కడ రైతులతో సమావేశమయ్యారు. మూడవ విడత కింద 6.98 ఎకరాల మేర రైతుల నుండి భూమిని సేకరించనున్నారు. ఇందులో తిప్పలూరు గ్రామ రైతుల నుండి 4.46 ఎకరాలు, వైకోడూరు 1.37 , టిసుంకేసుల 99సెంట్లు, పెద్దనపాడు 16.05 సెంట్ల మేర సేకరించేందుకు సంబందిత రైతులతో డిప్యూటీ కలెక్టర్ చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ శోభన్‌భాబు, ఆర్ఐ అశోక్, ఆయా గ్రామాల వీఆర్ఓలు పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టకై పోలీసుల కవాతు

విశాలాంధ్ర-చెన్నూరు : మండల వ్యాప్తంగా ఏ గ్రామంలో కూడా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముఖ్యంగా రాత్రి వేళల్లో దొంగతనాలు, గొడవలు, ఘర్షణలు, ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించడం, ఇసుక అక్రమ రవాణా తదితర వాటిని నిరోధించేందుకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మండలంలో పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు సిఐ పురుషోత్తం రాజు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం రాత్రి చెన్నూరు, కొండపేట గ్రామాలలోని వీధి వీధినా సుమారు ఎనిమిది కిలోమీటర్ల పైగా ప్రత్యేక పోలీస్ బృందంతో కవాతు నిర్వహించడం జరిగింది. అలాగే రాత్రివేళ గ్రామాలలో ఎలాంటి ఇబ్బందికరమైన సంఘటనలు జరిగిన పోలీసుల దృష్టికి తేవాలని సిఐ కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణం, మండలంలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జమ్మలమడుగు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.రాజగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు కారణంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని వ్యాపారస్తులు, రైతులు, పారిశ్రామికవేత్తలు మరియు ప్రజలు సహకరించాలని వారు కోరారు.

మ్యాట్ ల్యాబ్ అండ్ అప్లికేషన్స్‌పై వర్క్ షాప్

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మ్యాట్ ల్యాబ్ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై రెండు రోజులవర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా ప్రొద్దుటూరు గౌతమి ఇంజనీరింగ్ కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థినులు హాజరయ్యారు. ఈ వర్క్ షాప్ ప్రారంభోత్సవ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మ్యాట్ ల్యాబ్ అంశంపై, తెలిసిన టెక్నాలజీ అంశాలను మరొక ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు తెలియజేయడానికి విచ్చేసిన గౌతమి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులను అభినందిస్తూ, ప్రతి విద్యార్థి ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న సమయంలో ఏదో ఒక అంశంపై సెమినార్‌గాని, వర్క్ షాప్ కానీ హాజరై తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించే ప్రయత్నం చేయాలని తద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ అంశాలపై పట్టు సాధిస్తారని అభిప్రాయపడ్డారు. ఈ వర్క్ షాప్ నందు హాజరైన రిసోర్స్ విద్యార్థినిలు మ్యాట్ ల్యాబ్ ఆవశ్యకతను వివరిస్తూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ భాగాలలో మ్యాట్ ల్యాబ్ రియల్ టైం అప్లికేషన్స్‌లో కీలకమని వివరించారు. సిములేషన్, సిగ్నల్ ప్రాసెసింగ్ కీ వర్డ్స్, సింటాక్స్, ప్రోగ్రామింగ్ అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ విద్యార్థినులను యజమాన్యం మొమెంటోలను బహు కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, ఇంజ నీరింగ్ ఇన్చార్జి విభాగాధిపతి కే.చంద్రశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు :తాసీల్దార్ భాగ్యలత

విశాలాంధ్ర-గాలివీడు: రీసర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రామ సభల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తాసీల్దార్ భాగ్యలత పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని పేరంపల్లి గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రీసర్వేలో ఎక్కడైనా పొరబాట్లు జరిగినట్లు భావిస్తే, తాము నష్టపోయాము అనుకున్న భూ యజమానులు,రైతులెవరైనా ఫిర్యాదు చేస్తే పిర్యాదు దారునితో నేరుగా మాట్లాడి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.రీ సర్వేలో భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా గ్రామసభల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో రాయచోటి డివిజన్ ఇన్స్పెక్టర్ సర్వేయర్ గురివిరెడ్డి,ఆర్.ఐ బాలజీ,మండల సర్వేయర్ మురళీ నాయక్,విఆర్వో,విఆర్ఏ లు,గ్రామ సర్వేయర్లు, రైతులు,ప్రజలు పాల్గొన్నారు.